# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 271 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | నవంబర్ | 10-11 -2024 | వెల : .రూ. 5.00




## 11,13 తేదీల్లో కుండపోత వర్షాలు

### అల్ప పీడనం వాయుగుండంగా మారే అవకాశం

చెన్నై,
బంగాళాఖాతంలో రెండు రోజుల్లో అల్ప పీడనం ఏర్పడనుందని వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. ఈ అల్ప పీడనం వాయుగుండంగా మారే అవకాశాలుండటంతో రాష్ట్రంలో పలు చోట్ల చెదురుమదురుగా వర్షాలు కురుస్తాయన్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 11, 13 తేదీల్లో రాజధాని నగరం చెన్నైలో పలు చోట్ల కుండపోత వర్షం కురిసే అవకాశముందని తెలిపారు. ఇక ఈశాన్య బంగళాఖాతంలో ఏర్పడనున్న అల్ప పీడనం రెండరోజుల్లో పడమటి దిశగా


-మిగతా 2 లో


# ప్రధాని మోడీ అబద్దాల ప్రచారం ఆపాలి



- ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు
- పేదలకు విద్యుత్ సబ్సిడీ 500 కు గ్యాస్ ఇస్తున్నాం
- గత ప్రభుత్వం విధానాల వల్లే తెలంగాణలో నిరుద్యోగం
- కేంద్రం విధానాలతోనే రైతుల ఆత్మహత్యలు
- అప్పటి వరకు నిజాలు చెబుతూనే ఉంటాం
- మహారాష్ట్ర ప్రచారంలో సీఎం రేవంత్

ముంబై,నవంబర్,9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఆయన అబద్దాలు మాననంత వరకు నిజాలు చెబుతూనే ఉంటామని అన్నారు. తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేరుస్తున్నామని.. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోడీ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. విభజన


-మిగతా 2 లో




## కుల గణనపై మి వైఖరేంటి

### మీరు దేశంలో దీనిని చేపడతారా లేదా ఎంపి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం సవాల్

హైదరాబాద్,
కులగణనపై మీ అభిప్రాయం ఏమిటో స్పష్టంగా చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బిజెపిని డిమాండ్ చేసింది. బిసిల పట్ల మీ వైఖరేంటో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కుల గణనకు బీజేపీ అనుకూలమా కాదా అన్నది ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి


-మిగతా 2 లో




# కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో అంతా దోపిడీ

- 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ
- దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్
- ఎటిఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు
- అప్రమత్తంగా లేకపోతే మహారాష్ట్రను దోచేస్తారు
- ఇక్కడి ప్రజల ఆశీస్సులు బిజెపికే
- మహారాష్ట్ర ప్రజల సొంతింటి కల నెరవేరుస్తాం
- మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

నవంబర్,9(నీలగిరి ఎక్స్‌ప్రెస్) ముంబై,
ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు.


-మిగతా 2 లో





## రైతులపై రేవంత్‌ది బస్మాసుర హస్తం

- ధాన్యం కేంద్రాల్లోనే మొలకలొస్తుంటే సీఎంకు సిగ్గులేదా..?
- రైతులంటే ఎందుకంతా చులకన..?
- వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

నవంబర్,9(నీలగిరి ఎక్స్‌ప్రెస్) భువనగిరి,
25 రోజులుగా వరి కొనుగోలు కేంద్రాల వద్దనే ఉండటంతో అక్కడే వాటికి మొలకలొస్తున్నాయని, వాటిని చూసైనా సీఎం రేవంత్‌కు సిగ్గు అనిపించడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ౧ైతులపై కాంగ్రెస్ బస్మాసుర హస్తంగా మారిందన్నారు. యాదాద్రి జిల్లా


-మిగతా 2 లో

## పిత్రుస్వామ్యం ఉందని నిందించొద్దు

### అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

బెంగళూరు,
పిత్రుస్వామ్యం ఉందని నిందించొద్దని, అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారని మహిళా సాధికారత, పిత్రుస్వామ్యంపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పిత్రుస్వామ్యం మహిళ ఎదుగుదలను


-మిగతా 2 లో


# విధుల నుండి తొలగించింది వాళ్లే సర్వే చేపించింది వాళ్లే



- అయోమయం లో వ్యవసాయ శాఖ అధికారులు
- ఒక్కటొక్కటిగా వెలుగు చూస్తున్న ఉన్నతాధికారుల నిర్లక్ష్య వైఖరి
- హడావుడి నిర్ణయాలు, నియంతృత్వ పోకడలతో విమర్శల పాలవుతున్న వైనం.
- డిజిటల్ పంట సర్వే నెపంతో ... రైతు భీమాయే సాకుగా...
- సంజాయిషీ నోటీసులు, విచారణ లేకుండానే నేరుగా 58 మంది ఏఈఓ ల సస్పెన్షన్.
- సస్పెన్షన్ లో ఉన్న ఉద్యోగులతోనే తిరిగి డిజిటల్ పంట సర్వేలు జరిపిస్తున్న తీరు.
- అధికారుల వైఖరితో ప్రభుత్వానికి మచ్చ
- డిజిటల్ క్రాప్ సర్వే పై అధికారుల ఇష్టారాజ్యం
- సీనియర్ ఐఏఎస్ అధికారి తీరుతో వ్యవసాయ శాఖ అభాసుపాలు

హైదరాబాద్ నవంబర్,9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వ్యవసాయ శాఖలో ఉన్నతాధికారులకు,విస్తరణాధికారులకు మధ్యల డిజిటల్ పంట సర్వే పెట్టిన చిచ్చు రగులుతూనే ఉంది. దీనికి తోడు ఉన్నతాధికారులు తీసుకుంటున్న హడావిడి


-మిగతా 2 లో

# కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో అంతా దోపిడీ

(మొదటి తరువాయి)

అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ(ఓ÷ఎం) అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, రాష్టాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహీ పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయని మోదీ ఆరోపించారు. మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు. మధ్య ప్రదేశ్‌లోని మ్హౌలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢిల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోడీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోడీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ ఎ÷-లాన్ అని, అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం చేశారని మోడీ అన్నారు. దేశం దుర్బలంగా ఉంటేనే తాను పటిష్ఠం కాగలనని కాంగ్రెస్‌కు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. గడచిన రెండు విడతలలో తన ప్రభుత్వం నాలుగు కోట్ల మందిపేద ప్రజలకు ఇళ్లు సమకూర్చగలిగిందని, మరి మూడు కోట్ల ఇళ్లు నిర్మించనున్నదని మోడీ తెలిపారు, తన మూడవ విడతలో మహారాష్ట్రలోని వాధవాన్ రేవుతో సహా అనేక లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే దేశంలోనే అతి పెద్దది అవుతుందని ప్రధాని మోడీ చెప్పారు.

# ప్రధాని మోడీ అబద్ధాల ప్రచారం ఆపాలి

(మొదటి తరువాయి)

రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోడీ అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని మోడీ వేసిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అంటే శివాజీ మహారాజ్ గుర్తుకు వస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని గెలిపించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్దాలు చెబుతున్నారు. ఆయన అబద్దాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# విధుల నుండి తొలగించింది వాళ్లే సర్వే చేపించింది వాళ్లే

(మొదటి తరువాయి)

నిర్ణయాలు, నియంతృత్వ ధోరణి వల్ల ప్రజల దృష్టిలో వ్యవసాయ శాఖ అభాసుపాలు అవుతున్నట్లుగా కనిపిస్తుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ పంట సర్వే తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ శాఖలో ఉన్నతాధికారులకు విస్తరణ అధికారులకు మధ్య ఆరని మంటను రాజేసింది. 15వేల మంది సిబ్బందితో క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చేపట్టవలసిన పంట సర్వే ను కేవలం అందుబాటులో ఉన్న 2,600 మంది ఏఈఓలతో నయానో భయానో సర్వే పూర్తి చేపించాలని చూస్తున్న ఉన్నతాధికారుల తీరుతో ప్రస్తుతం వ్యవసాయ శాఖ సర్వత్రా విమర్శలను ఎదుర్కొంటుంది. 7 గురు చేసే పనిని ఒక్కరి తోనే చేపించడం ఏ విధంగా సాధ్యమవుతుందనే ప్రశ్న ప్రతి ఒక్కరి మనసు లో మొదలయింది. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గుంట భూమిలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను పకడ్బందీగా సర్వే చేపించడం వల్ల దేశ ఆహార భద్రతతో పాటు, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టం అంచనా, పంట ఇన్సూరెన్స్, సాగు భూములకు రైతు భరోసా, ఆహార ధాన్యాల ఎగుమతులు దిగుమతులు, మార్కెటింగ్ తదితర అంశాలు ముడిపడి ఉన్నందున తగినంతమంది సిబ్బందిని నియమించుకొని ఈ సర్వేను పకడ్బందీగా చేపడితే,వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు తీసుకురావడంలో దోహదపడుతుందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మన పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వ్యవసాయ శాఖ అధికారుల శాతం చాలా తక్కువగా ఉంది. భారత జాతీయ పరిశోధన మండలి సూచనల ప్రకారం దేశంలో వ్యవసాయ విస్తరణ కార్యక్రమం పకడ్బందీగా జరగాలంటే ప్రతి 750 నుండి 1,000 మంది రైతులకు ఒకరి చొప్పున వ్యవసాయ విస్తరణ అధికారి ఉండాలి. కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఒక్కొక్క ఏఈఓ పరిధిలో 6,000 నుండి 12,000 ల మంది రైతులు ఉండడంతో వ్యవసాయ విస్తరణ నత్త నడకన సాగుతుంది. దీనికి తోడు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల హడావిడి నిర్ణయాల కారణంగా, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు, రైతులు కూడా ఇబ్బంది పడుతున్న సంఘటనలు ఇటీవల చాలా నమోదవుతున్నాయి. డిజిటల్ పంట సర్వే చేయడం లేదని కారణంతో, ఏఈఓ లను రైతు బీమాను సాకుగా చూపి సంజాయిషీ నోటీసులు ఇవ్వకుండానే నేరుగా సస్పెన్షన్ కు గురి చేశారు. సస్పెన్షన్ లో ఉన్న అధికారులతోనే మళ్లీ డిజిటల్ పంట సర్వేలు చేపించారు. సస్పెన్షన్ పీరియడ్ లో కూడా వీరితో పనులు చేపించుకున్నారు. తీరా జీతభత్యాలు చెల్లించవలసిన సమయంలో సస్పెన్షన్ పీరియడ్ లో కూడా పనిచేపించుకున్న సమయానికి



గాను జీతభత్యాలు ఇవ్వకుండా నిలిపివేయడం వంటి చర్యలతో వ్యవసాయ శాఖలో అసలు ఏం జరుగుతోందంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. డిజిటల్ క్రాప్ సర్వే కోసం కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సహాయకులు కావాలి అని వ్యవసాయ విస్తరణ అధికారులు కోరినప్పుడు శాఖ అధిపతి "మీరే అసిస్టెంట్లు ,మీకు ఎందుకు అసిస్టెంట్లు ?"అని అహంకారపూరితంగా చేసిన వ్యాఖ్యలు ఉద్యోగ వర్గాల్లో తీవ్ర దుమారం రేపాయి. రైతుల కోసం పనిచేస్తున్న అధికారులను అలా తక్కువ చేసి అవహేళనగా మాట్లాడటం రైతులని సైతం విస్మయానికి గురిచేసింది. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి అధికారులను కట్టడి లేదా షరా మామూలే అన్నట్టు వదిలేస్తుందా వేచి చూడాలి. వ్యవసాయ శాఖలో కొందరు అధికారులు కావాలనే ప్రభుత్వం పై ఉద్యోగుల్లో వ్యతిరేకత తీసుకో రావాలి అనే ఉద్దేశంతో కంకణబద్ధులై పని చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నాలుగు సంవత్సరాలుగా ఇదే శాఖను పర్యవేక్షిస్తున్న ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి మరో మూడు సంవత్సరాలు నేనే ఈ శాఖను శాసిస్తాను అని బహిరంగంగా చేస్తున్న వ్యాఖ్యలకు ప్రభుత్వమే సమాధానం చెప్పాలి.

"తరువాయి భాగం రేపటి దినపత్రికలో"

# రైతులపై రేవంత్‌ది

## బస్మాసుర హస్తం

(మొదటి తరువాయి)

పోచంపల్లి మండల కేంద్రంతోపాటు రేవన్నపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 20 రోజులైనా కాంగ్రెస్ సర్కారు ధాన్యం కొంటలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేశారు. అయితే స్విచ్ ఆఫ్ రావడంతో అడిషనల్ కలెక్టర్‌తో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ట్రాన్స్?పోర్టు, బస్తాలు, బస్తా సుతిల్?, హమాలీ చార్జీలు ఇలా మొత్తం కేంద్రమే రాష్ట్రానికి చెల్లిస్తుందన్నారు. సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ సహా ఐకేపీ వారికి కూడా కేంద్రమే కమిషన్ ఇస్తున్నదని, రాష్ట్ర సర్కారు కొనుగోళ్ల కోసం ఒకవేళ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తుందని తెలిపారు. రైతుల ధాన్యం కొనడంలో రాష్ట్ర సర్కారుకు వచ్చిన ఇబ్బంది ఏంటి?' అని నిలదీశారు. స్థానిక అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులంటే అంత చులకనా.. అంత నిర్లక్ష్యమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వస్తే అందరు పరిగెత్తుతారు.. ఇదేనా రైతంటే ఈ ప్రభుత్వానికి గౌరవం అంటూ ఫైరయ్యారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ప్రభుత్వం ధాన్యం కాంటా చేయకపోవడంతో దళారులు తక్కువ ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారని విమర్శించారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఏంటని అధికారులను నిలదీశారు. ధాన్యం దళారుల పాల్జేసుకుని నష్టపోవడమే రైతులకు దిక్కా అంటూ మందలించారు.

# 11,13 తేదీల్లో కుండపోత వర్షాలు

(మొదటి తరువాయి)

శ్రీలంక తీరం వైపు నెమ్మదిగా కదులుతుందని తెలిపారు. ఈశాన్య అరేబియా సముద్రం పరిసర ప్రాంతాల్లో లక్షద్వీపాల్లో ఉపరితల ఆవర్తనం నెలకొనడటంతో కన్నియాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ నెల 10న కడలూరు, మైలాడుదురై, నాగపట్టినం, తంజావూరు, తిరువారూరు, పుదుకోట జిల్లాల్లో భారీగా వర్షాలు కురుస్తాయన్నారు. ఈ నెల 11, 13 తేదీల్లో చెన్నై, చెంగల్పట్టు కాంచీపురం, తిరువళ్లూరు, రామనాథపురం, పుదుకోట, తంజావూరు, తిరువారూరు, నాగపట్టినం, మైలాడుదురై, కడలూరు, విల్లుపురం జిల్లాల్లో, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాలలోనూ పలుచోట్ల కుండపోతగా వర్షాలు కురుస్తాయన్నారు. ఈ నెల 12న కన్నియాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి, తెన్‌కాశి, విరుదునగర్, మదురై, శివగంగ, రామనాథపురం, తంజావూరు, తిరువారూరు, నాగపట్టినం, కడలూరు, మైలాడుదురై తదితర జిల్లాల్లో చెదురుముదురుగా వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పారు.

# కుల గణనపై మి వైఖరేంటి

(మొదటి తరువాయి)

తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. శనివారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 'బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సొరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అభిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం. కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. బీఆర్ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి..

# పితృస్వామ్యం ఉందని నిందించొద్దు

(మొదటి తరువాయి)

అడ్డుకుంటే ఇందిరా గాంధీ ఏ విధంగా ప్రధానమంత్రి అయ్యారని ప్రశ్నించారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో సమానత్వం ఉందని స్త్రీ, పురుష వివక్షత లేదన్నారు. మహిళా సాధికారతపై అడిగిన ప్రశ్నపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. 'భారత్‌లో మహిళల ఎదుగుదలను పితృస్వామ్యం అడ్డుకుంటే.. మరి ఇందిరాగాంధీ ప్రధాని ఎలా అయ్యారు..? ఇలాంటివి విని మోసపోకండి. మీ కోసం మీరు నిలబడి, తర్కయుక్తంగా మాట్లాడితే. ఏ పితృస్వామ్యం మిమ్మల్ని, మీ ఎదుగుదలను అడ్డుకోలేదు' అని సీతారామన్ పేర్కొన్నారు. అయితే.. మహిళలకు తగిన సౌకర్యాలు కల్పించడం లేదని, దీని కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఆవిష్కర్తలకు ఉన్న అవకాశాలపై అడిగిన ప్రశ్నకు ఆమె బదులిచ్చారు. 'ప్రధాని మోదీ ఆవిష్కర్తలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించారు. కొత్త ఆవిష్కరణల కోసం కేంద్రం కృషి చేస్తోంది. అది మాత్రమే కాకుండా ఆవిష్కరణలకు తగిన మార్కెట్లను కనుగొనేందుకు కృషి చేస్తోంది' అని తెలిపారు. మొత్తం ప్రభుత్వ కొనుగోళ్లలో 40 శాతం ఎమ్ఎస్ఎమ్ఈల నుంచే వస్తున్నాయని వెల్లడించారు. దీనివల్లే 2 లక్షల స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయని.. అందులో 130 యూనికార్న్‌లుగా అవతరించాయని అన్నారు.

# ఓటరు జాబితాలో తప్పుల సవరణకు చర్యలు తీసుకోవాలి





- విద్యార్థుల? భోజనంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు
- సమగ్ర సర్వేలో తప్పిదాలకు తావివ్వకూడదు
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి





**శంషాబాద్, నవంబరు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఓటరు జాబితాలోని లోపాలను సరిదిద్దేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, చనిపోయిన వారి పేర్లను తొలగించి, డూప్లికేషన్ లేకుండా నమోదు ప్రక్రియ జరపాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు. శనివారం శంషాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యువతీ యువకుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు ఉండకుండా సవరణలపై క్షుణ్ణంగా దృష్టి పెట్టాలని, అన్ని ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియలను గడువుల్లో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర కుటుంబ సర్వేలో 75 కాలముల ప్రక్రియను ఎన్యూమరేటర్లు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం జాగ్రత్తగా చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు విద్యార్థుల సంఖ్యను తెలుసుకుని, భోజనం నాణ్యతపై ఆరా తీశారు. స్కూల్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి, క్రమశిక్షణ, పరిశుభ్రత, మంచి అలవాట్లు అలవర్చుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా చదువును అభ్యాసంగా మార్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ తహశీల్దార్ రవీందర్ దత్తా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

-దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



**షాద్ నగర్,నవంబర్ 9,(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కనుగు అంతయ్య, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, చెట్ల వెంకటేష్, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్టీఐ రక్షక్ రాష్ట్ర కార్యాలయంలో హైదరాబాద్ ఆర్టీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం



**చౌటుప్పల్ 9, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఆర్టీఐ రక్షక్ రాష్ట్ర కార్యాలయంలో హైదరాబాద్ సమాచార హక్కు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్ర సమాచార కమిషనర్ లను నియమించకుండా ఉండడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న సమాచార హక్కు దరఖాస్తులు వేల కొద్ది పెండింగ్ లో ఉండడం వల్ల సమాచార హక్కు చట్టం నిర్వీర్యం అవుతుందని వాటిని పరిష్కరించేందుకు సమాచార కమిషనర్ లను వెంటనే ప్రభుత్వం నియమించాలని కోరారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయల్లో సమాచార హక్కు బోర్డులు ఏర్పాటు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వెంటనే సమాచార హక్కు బోర్డులను ఏర్పాటు చేసి దరఖాస్తు దారులకు సహకరించాల్సిందిగా వారు కోరారు. అనంతరం నూతన సభ్యులకు నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ రక్షక్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపోలు లింగస్వామి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి పగడాల దేవయ్య, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండె వెంకట్, జిల్లా కార్యదర్శి సిలివేరు రమేష్, ధనుంజయి, బీ.శంకర్, బుగ్గ రాములు, తప్పటి ఆంజనేయులు, ఐతరాజు అశోక్, కత్తుల రవి తదితరులు హాజరయ్యారు.

## రైతులు పండించిన వరి ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

-రైస్ మిల్లర్లు కొనుగోలు చేయకపోయినా రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు
-వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి



**వర్ధన్నపేట,09నవంబర్(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆరుగాలం కష్టించి పండించిన పంటను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి అన్నారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను రైస్ మిల్లర్లు కొనుగోలు చేయకపోయినా రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అండగా ఉండాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయమై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కలెక్టర్ ను కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు.

## ఈశాన్య ద్వార గేట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సిములు



**షాద్ నగర్ నవంబర్ 9, (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వెంకటేశ్వర స్వామి దేవాలయం జానంపేటలో ఈశాన్య ద్వారం గేటును మాజీ ఎమ్మెల్యే తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సిములు ప్రారంబించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కో అప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, భూపాల్, అప్పి, సాయి ఇశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డెవలప్మెంట్ అడ్వైజరీ సమావేశం



**షాద్ నగర్, నవంబర్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో డెవలప్మెంట్ అడ్వైజరీ సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి సిబ్బంది, అడ్వైజరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలి

– కలెక్టర్ సూచన



**రంగారెడ్డి, నవంబరు 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లాలో తేది 01-01-2025 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు ఓటర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవడానికి ప్రత్యేక క్యాంపు ఈనెల 9, 10 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపులో బూత్ లెవెల్ అధికారులు తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారని, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియతో పాటు, ఇప్పటికే ఉన్న ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సరి చేసుకోవచ్చని కలెక్టర్ వివరించారు. ఓటర్ల జాబితాలో ఏవైనా సవరణలు అవసరమైతే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## దళితుల సమస్యల పరిష్కారం కోసం..

– తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కలిసిన ఎర్రోళ్ల జగన్



**షాద్ నగర్ , నవంబర్ 9, (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దళితుల పలు సమస్యలపై తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ ప్రీతంను మర్యాదపూర్వకంగా కలుసుకున్నట్టు కాంగ్రెస్ షాద్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల జగన్ తెలిపారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, దళితుల హక్కులు, పలు సమస్యల విషయంలో కార్పొరేషన్ చైర్మన్ తో ప్రస్తావించినట్లు జగన్ చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం చైర్మన్ ప్రీతం హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ కు ఎర్రోళ్ల జగన్ మామిళ్ళపల్లి రమేష్ తదితరులు కలిసి దీపావళి శుభాకాంక్షలు సైతం తెలిపారు..

## వంగూరులో సమగ్ర కుటుంబ సర్వే అవగాహన సదస్సు




వంగూర్, నవంబరు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వంగూర్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సమగ్ర కుటుంబ సర్వే అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్వో మురళీమోహన్, ఎంపీడీవో విజయ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. సదస్సులో సర్వేలో అడగాల్సిన ప్రశ్నలు, అనుసరించాల్సిన మార్గదర్శకాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేలో ఎలాంటి అవకతవకలు లేకుండా నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని అధికారులు సూచించారు. వంగూర్ మండలంలో మొత్తం 100 బ్లాకులకు సంబంధించిన సర్వేలో 81 ఎన్యూమరేటర్లు, 57 టీచర్లు, 9 సూపర్వైజర్లు, 8 ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు. కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ సదస్సులో డిటి వెంకటరమణ, ఎంఈఓ మురళీమోహన్, ఎంపీ ఎస్ఓ గోవర్ధన్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ టి ఐ రక్షక్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిలివేరు రమేష్ నియామకం



ఎల్ బీ నగర్ నవంబరు 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
చౌటుప్పల్ లోని ఆర్ టి ఐ రక్షక్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎల్ బీ నగర్ కి చెందిన సిలివేరు రమేష్ ను నియమించినట్లు ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సిలివేరు రమేష్ విలేకరుల తో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో సంఘం బలోపేతం చేయడంతో పాటు అవినీతి రహిత సమాజం కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం రాష్ట్ర కమిషనర్ లను నియమించకపోవడంతో దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రాష్ట్ర కమిషనర్ లను నియమించి, చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర జాయింట్ రాపోలు లింగస్వామి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి పగడాల దేవయ్య, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండె వెంకట్, జిల్లా కార్యదర్శి సిలివేరు రమేష్, ధనుంజయి, బీ.శంకర్, బుగ్గ రాములు, తప్పటి ఆంజనేయులు, ఐతరాజు అశోక్, కత్తుల రవి తదితరులు హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి




యాచారం నవంబర్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )
యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడు మృతి .. యాచారం సీఐ ఏ.నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కొండ్రెడ్డి యాదయ్య మాల్ గ్రామంలో స్థిరపడ్డారు. అతని కుమారుడు రామ్ చరణ్ (16) తాత వద్దకు వెళ్లడానికి మాల్ నుంచి లిఫ్ట్ అడిగి ద్విచక్ర వాహనం పై వస్తున్నాడు. తమ్మలోని గూడా కరెంటు జంక్షన్ వద్దకు చేరుకోగానే కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో చరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన చింతపట్ల గ్రామానికి చెందిన రవి (35) ని వైద్యం నిమిత్తం స్థానికులు 108 అంబులెన్స్ లో మాల్ లోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆ గ్రామంలో 200 మంది 'రాములు'



జనగామ, నవంబర్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
జనగామ జిల్లా లింగాలఘణపురం గ్రామంలో ఆశ్చర్యాన్ని కలిగించేలా 200 మంది 'రాములు' అనే పేరుతో ఉన్నారు. ఈ గ్రామంలో త్రేతాయుగం నుంచే శ్రీరామచంద్రస్వామి ఆలయం ఉంది. ఈ ఆలయ ప్రభావంతో గ్రామస్థులు చాలామంది 'రాములు' అనే పేరు పెట్టుకోవడం అనవాయితీగా మారింది. ఇలా ఒకే గ్రామంలో ఏకంగా 200 మంది ఒకే పేరుతో ఉండడం విశేషంగా చెప్పవచ్చు. ఇప్పుడు నేటి తరం పిల్లలకు 'రాములు' అనే పేరు కాకుండా 'ర' అక్షరంతో పలు పేర్లు పెడుతున్నారు.

# బీఆర్ఎస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు

- -రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- -అన్నదాతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం
- -ఎన్ని క్వింటాలు సన్న వడ్లు పండించినా క్వింటాలుకు రూ. 500బోనస్ ఇస్తాం
- -రైతును రాజు చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి
- -కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు






వర్ధన్నపేట, 09నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అన్నదాతలకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని,బీఆర్ఎస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని,
రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు భరోసా ఇచ్చారు.శనివారం వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణతో కలిసి కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు సందర్శించారు.ఈ సందర్భంగా బొంపల్లి దేవేందర్ రావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతన్నలు రాస్తారోకోలు,ధర్నాలు చేసినా పట్టించుకోని నాయకులు నేడు ప్రజా ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు మద్దతు ధరతోపాటు సన్నవడ్లకు ఎలాంటి షరతులు లేకుండా క్వింటాకు 500 బోనస్ అందిస్తుంటే ఓర్వలేక సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొనుగోలు చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని,రైతులకు భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని అన్నారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్న రేవంత్ సర్కారుపై బీఆర్ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు నీతిమాలిన రాజకీయాలు చేయడం మానుకోవాలని హితువు పలికారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని గుర్తు చేశారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే పేరుతో కొత్త తరహా దోపిడి

- ప్రజలకు హెచ్చరిక



హైదరాబాద్, నవంబర్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచారాన్ని సేకరిస్తున్నారని ప్రభుత్వం ప్రకటించింది. రిజర్వేషన్ల ఖరారు, ప్రజల ఆర్థిక స్థితిగతులు తెలుసుకునేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నారు. అయితే కొందరు సైబర్ నేరగాళ్లు ఈ అవకాశాన్ని తీసుకొని కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. ఫేక్ ఐడీలు క్రియేట్ చేసుకొని సమగ్ర కుటుంబ సర్వే పేరుతో అమాయకుల ఇళ్లకు వెళ్లి, తాము ప్రభుత్వం నియమించిన ఎన్యుమరేటర్లమని పరిచయం చేసుకుంటున్నారు. ఈ సైబర్ కేటుగాళ్లు జనాభా లెక్కల కోసం మీ పూర్తి వివరాలు చెప్పాలని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు వివరాలు, బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్, బయోమెట్రిక్ చేయాలని, మరియు ఓటీపీ వివరాలు అడిగి మోసాలకు పాల్పడుతున్నారు. తెలంగాణలోని కొన్ని పల్లెల్లో ఈ ముఠాలు తిరుగుతున్నాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు డీటెయిల్స్ కానీ, బయోమెట్రిక్ కానీ, ఓటీపీలు కానీ ఇతరులకు ఇవ్వకూడదని సూచిస్తున్నారు. అనుమానాస్పందంగా బ్యాంకు అకౌంట్ లేదా ఓటీపీ వివరాలు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు హెచ్చరిక చేశారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

## ధాన్యాం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత



ఇబ్రహీంపట్నం,9 నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
యాచారం మండలం చింతపట్ల నందివనపర్తి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రంగారెడ్డి జిల్లా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఆమె నిర్వాహకులకు సూచించారు. రైతులకు గన్ని బ్యాగులను సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. డిపిఎం నరసింహ , మండల పరిషత్ ఎంపీడీవో నరేందర్ రెడ్డి , ఏ వో రవినాథ్ రెడ్డి , ఏపిఎం సుదర్శన్ రెడ్డి సి సి నరసింహ ,ఏ పీ వో వసంత మరియు గ్రామపంచాయతీ సెక్రెటరీ రవి కుమార్ రెడ్డి . గ్రామ సంఘం పాలకవర్గ సభ్యులు వివో ఏ జ్యోతి ఉమా మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనా ? ప్రతీకార పాలనా ?

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి నవంబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న పాలన ప్రజాపాలన లేక ప్రతీకార పాలనా అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు, శనివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జర్నలిస్ట్ రంజిత్ రెడ్డి అక్రమ అరెస్టులపై ఆయన స్పందించారు. దళితబంధు నిధులు విడుదల చేయాలన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీద పాశవికంగా దాడి చేస్తారా అని ప్రశ్నించారు. హామీలు చేయాలన్న జర్నలిస్టు రంజిత్ రెడ్డిని అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల హామీలు ఇచ్చింది మీరే .. అమలు చేయమని అడిగితే అణచివేత ధోరణి అవలంబిస్తున్నది మీరే అని పేర్కొన్నారు. ప్రభుత్వ ధోరణి మారాలి .. పాలకుల ఆలోచనలు మారాలి అని అన్నారు. అణచివేత తెలంగాణకు కొత్త గాదు, ఎంత అణచివేస్తే .. ఎన్ని కేసులు పెడితే అంత పెద్ద ఎత్తున తిరుగుబాటు వస్తుందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై దాడి, జర్నలిస్ట్ రంజిత్ రెడ్డి అరెస్టుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

# ఊరుకొండలో సమగ్ర కుటుంబ సర్వే అవగాహన సదస్సు

ఊరుకొండ, నవంబర్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఊరుకొండ మండలంలో ఈరోజు కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించారు. మండలంలోని రైతు వేదికలో సమగ్ర సర్వే అవగాహన సదస్సు జరిగింది.
సిబ్బందికి బుక్లెట్ పేపర్స్ సామాగ్రిని అందజేశారు. సర్వే కోసం 17 ఎనిమురేటర్లు, 12 టీచర్లు, 18 పంచాయతీ కార్యదర్శులు, స్థానిక సంస్థల విద్యాశాఖల నాన్-టీచింగ్ సిబ్బందికి సూపర్వైజర్గా ఆరుగురు మండల స్థాయి ఉద్యోగులకు సర్వే సామాగ్రిని అందజేశారు. ఇంకొకసారి శిక్షణ ఎంపీడీవో ద్వారా అందజేశారు. గత నాలుగు రోజులుగా ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించారు. సర్వేలో గుర్తించిన



వివరాలు: 6945 గృహాలకు సర్వే చేసిన కుటుంబాలను ఈరోజు నుంచి ఇంటింటికి వెళ్లి వారంలో పేర్లు నమోదు చేస్తారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే సర్వేలో పేరు నమోదు చేసుకోవచ్చు. అధికారుల సూచనలు తప్పక పాటించవలసిన అవసరం ఉందని, సర్వేలో పాల్గొన్న వారందరికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాసిల్దార్ రామ్ కోటి లక్ష్మణ్ నాయక్, ఎంపీ ఓ మురళీమోహన్, ఎంఈఓ బి సీనయ్య, డిప్యూటీ తాసిల్దార్ నరసింహ, ఎంపీ ఓ సహదేవ్, ఏ పి ఎం పి వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పాలనకు పదేళ్లుగా తెగులు

-ప్రభుత్వ పాలనలు కావు పర్సనల్ పాలనలు
-సర్వేలతో సాధించింది ఏమీ లేదు
-గంగవరం రామకృష్ణారెడ్డి

వనపర్తి నవంబర్ 9 (నీలగిరి ఎక్సప్రెస్):
తెలంగాణకు బ్రిటిష్ కాలం నుంచి నష్టం జరిగిందని, తెలంగాణ పాలనాకు పది ఏళ్లుగా తెగులు పట్టిందని తెలంగాణలో ప్రభుత్వాలు పాలనను నడపడం లేదు, పర్సన్స్ తమ అభిప్రాయాలకు తగ్గట్టుగా పాలన చేస్తున్నారని సర్వేలతో ప్రభుత్వాలు సాధించేది ఏమీ లేదని వనపర్తి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కెసిఆర్ సమగ్ర సర్వే అని దేశం నలుమూలల లో ఉన్న ప్రజలను రప్పించి ఒకటే రోజు కుటుంబ సర్వే చేశాడు ఇది కొంతవరకు లెక్క తప్పకుండా విజయవంతమైనట్లుగా అందరం భావించాం,కానీ 10 సంవత్సరాలైనా దాని డేటాను ఆన్లైన్ చేయలేదు, దానివల్ల ఫలితం శూన్యం అయ్యింది అని ఆయన అన్నారు. గత ముఖ్యమంత్రి దాన్ని పర్సనల్ సర్వేగా వాడుకున్నారా? మరి ఆనాటి సర్వే ప్రభుత్వ యంత్రాంగం చేసి ఉంటే ఆ డేటాను నేడు ఉపయోగించుకోవచ్చు కదా? నేటి సర్వే కచ్చితంగా విఫలమవుతుందని తప్పక చెప్పవచ్చని ఆయన అన్నారు కేవలం సర్వే సిబ్బందికి మాత్రమే శిక్షణ ఇచ్చి ప్రజలకు కుటుంబ సర్వేన? కుల సర్వేన? ఆర్థిక సామాజిక సర్వేన? ఏదో ఒకటి స్పష్టమైనటువంటి మొబలైజేషన్ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పవచ్చు ఇప్పుడు యంత్రాంగం చేపడుతున్న స్టిక్కరింగ్ లోనే బోలెడు లోపాలున్నాయి పక్కింటి వాళ్ళని అడిగి యజమానుల పేరు తెలుసుకొని తప్పు ఒప్పు ఏదో ఒకటి ఎంటర్ చేసుకుంటూ వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది, ఈ సర్వే చేయడం వల్ల డబల్ ఎంట్రీలు అవుతాయని, అప్పులు, ఆర్థిక,లావాదేవీలు సక్రమంగా వివరంగా స్వీకరించలేక పోతారని ఈ సర్వే చేయడానికి కనీసం ఆరు నెలల సమయం పడుతుందని, ఒకవేళ పూర్తి చేసిన డాటా ఆన్లైన్లో ఎంటర్ చేయడానికి దాదాపు రెండు సంవత్సరాల పైనే పడుతుందని, డాటా ఇంటర్ చేస్తారా లేదా అని కెసిఆర్ లాగా రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పర్సనల్గా భద్రపరచుకుంటారా అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు ప్రజల్లో కులాలవారీగా విద్వేషాలు రెచ్చగొట్టి ఎక్కువ సంఖ్యలో ఉన్న జనాభాను గుర్తుంచుకొని వారికి ఎన్నికలవేళ సాధ్యం కానీ హామీలతో ఆశపెట్టి లేదా ఏ ప్రాంతంలో ఎవరి ఓటు బ్యాంకు ఎక్కువ ఉందో ఆ ప్రాంతంలో ఆ పార్టీ సామాజిక వర్గాలను పోటీలోకి దింపి ఎన్నికల్లో విజయం సాధించాలనే ఒక కుట్రపూరితమైనటువంటి ఆలోచనలతో కులాలను అడ్డంపెట్టుకుని శాశ్వత అధికారం పొందడానికి వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారే తప్ప ఇవి ప్రభుత్వాలు చేసే తప్పులు కావు ప్రభుత్వంలో కొంతమందికి మాత్రమే రాజరికపు ఆలోచనలతో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటారనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సర్వేకు ఉపాధ్యాయులను వాడుకోవడం వల్ల రాష్ట్రంలో ప్రాథమిక విద్య కుంటుపడుతుందని మొన్నటి వరకు కొత్త రిక్రూట్మెంట్లు, బదిలీలు, పదోన్నతుల పేరు చెప్పి విద్యను సర్వనాశనం చేశారని మొత్తానికి వచ్చే విద్యా సంవత్సరంలో ప్రాథమిక విద్యను ఎత్తివేసే ఆలోచన చేస్తుందా? అని ఆయన అనుమాన వ్యక్తం చేశారు. ఈ సర్వేల వల్ల గత ప్రభుత్వం సాధించింది ఏమీ లేదు ఈ ప్రభుత్వం కూడా సాధించేది ఏమీ ఉండదని నిజంగా తప్పనిసరిగా సర్వే చేయాలనుకుంటే ప్రాంతీయంగా ఉండే అంగన్వాడీలను పంచాయతీ సెక్రెటరీలను, రెవెన్యూ అధికారులను,ప్రధానోపాధ్యాయులను, సి ఆర్ పి లను నిరుద్యోగులైన గ్రాడ్యుయేట్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ లను ఉపయోగించుకొని సర్వే చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు.

## తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య

# రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 09 (నీలగిరి ఎక్సప్రెస్):
తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా యాదగిరి చారి, ప్రధాన కార్యదర్శిగా షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ కళాకారుడు వడ్ల రమేష్ చారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు నిర్వహణలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమ అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సాధు శ్యాంప్రసాద్, కోశాధికారి నామ సూర్య వర్ధన్ రెడ్డి, సహాయ కార్యదర్శి సిరిగిరి రామాచారి, కార్యనిర్వహణ కార్యదర్శి మారంరాజు రామచంద్రారావు తదితరుల సమక్షంలో రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని



ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో దాదాపు 50 మంది నాటక కళాకారుల సమావేశంలో కమిటీని ఎన్నుకోవడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రమేష్ చారి మీడియాకు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా లాగినేని యాదగిరిరావు, అధ్యక్షులుగా యాదగిరి చారి, ప్రధాన కార్యదర్శిగా వడ్ల రమేష్ చారి, ముఖ్య సలహాదారుగా టీవీ రంగయ్య ఉపాధ్యక్షులుగా బుట్టి బాలరాజు, రవికుమార్, రవికుమార్, వడ్డీ సూర్యప్రకాష్ బాలరాజు, కోశాధికారిగా గన్నోజు ద్రోణాచారి, పులిమామిడి శంకరయ్య సహాయ కార్యదర్శిగా సిహెచ్ విఆర్కే మూర్తి, పట్టి గోపాల్, నక్క ఆంజనేయులు యాదవ్, కార్య నిర్వహణ కార్యదర్శిగా తిరుపతి, గౌరవ కార్యవర్గ సభ్యులుగా కమ్మరి బ్రహ్మానందం చారి, కొట్టే వెంకటాచారి, కమ్మరి ఆంజనేయులు, జుట్టు రాములు, గడ్డం వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వడ్ల రమేష్ చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ పాపన్న గౌడ్

## పలు సమస్యలపై ఎంఎల్ఏ గాంధీ నీ కలసిన

# కూకట్పల్లి డివిజన్ ప్రగతి నగర్ కాలనీ వాసులు

రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 09 (నీలగిరి ఎక్సప్రెస్):
ప్రగతి నగర్ లో అంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజి వ్యవస్థను మెరుగుపర్చలని, అవసరమున్న చోట అండర్ గ్రౌండ్ పైప్ లైన్లు వేయాలని, విధి దీపాలను ఏర్పాటు చేయాలని కాలనీ వాసు లు పీఏసీ చైర్మన్ గాంధీ కి ఆయన కార్యాలయంలో శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. త్వరలోనే ప్రగతి నగర్ కాలనీ లో పర్యటిస్తానని, ప్రగతి నగర్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలనే అవసరమున్న చోట అండర్ గ్రౌండ్ పైప్ లైన్ లు ఏర్పాటు చేసి డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను అతి త్వరలో చేపట్టి ప్రజలకు



అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, అన్ని పనులను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఆయన తెలియచేసారు. కాలనీ లో అవసరమున్న చోట విధి దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. విధి దీపాలను సక్రమంగా వెలిగేలా చూడలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తూ ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కాలనీ వాసులు తిరుపతిరావు, విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్, రాము, ముత్తయ్య, ప్రభాకర్, రెడ్డి మోహన్, సారయ్య, వినోద్ లతోపాటు

## యూనివర్సల్ ఇమ్మ్యునైజేషన్ ప్రోగ్రాం ప్రపంచంలో అతిపెద్ద ప్రజారోగ్య కార్యక్రమం



హైదరాబాద్,9నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్ )
రంగారెడ్డి జిల్లా ప్రజారోగ్య శాఖ పరిధిలో పనిచేసే వైద్య అధికారులకు కామినేని హాస్పిటల్ ఎల్.బి నగర్ లో ప్రోటీన్ ఇమ్మ్యునైజేషన్ మాన్యువల్ 2024 తాజా ఎడిషన్ పరిచయ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమం వైద్యాధికారులకు మరియు ప్రోగ్రాం ఆఫీసర్లకు అవసరమైన జ్ఞానం మరియు ఆచరణాత్మక మార్గదర్శకం తో యూనివర్సిటీ




ఇమ్మ్యునైజేషన్ (ఆర్ ఐ )మైక్రో ప్లాన్ మరియు లబ్ధిదారులకు బకాయి జాబితాలను అభివృద్ధి చేయడానికి మరియు పట్టణ గ్రామీణ సెట్టింగుల అనుగుణంగా ఫార్మేట్ ల యొక్క వివరణలతో మెరుగుపరచబడింది అన్నారు. అంతర్జాతీయ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ మాన్యువల్ నవీనీకరించడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య డిప్యూటీ డిఎంహెచ్వోలు ప్రోగ్రాం ఆఫీసర్లు జిల్లా పరిధిలోని మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.


## మృతరాలు కుటుంబానికి ఆర్థిక సాయం



వనపర్తి నవంబర్ 9 (నీలగిరి ఎక్సప్రెస్):
వనపర్తి జిల్లా కేంద్రంలో బాలనగర్ 4 వ వార్డులో మరణించిన అనసూయమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘా రెడ్డి. వనపర్తి పట్టణంలో బాల నగర్ 4 వ వార్డుకు చెందిన అనసూయమ్మ నిన్నటి రోజున మరణించడం జరిగింది స్థానిక నాయకులు ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ వనపర్తి మ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం పాల్గొన్న నాయకులు రఘు యాదవ్, నరేందర్,లక్ష్మణ్,శివ,రాజుతదితరులు మరణించిన అనసూయమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

## తప్పులు లేకుండా ఇంటింటి కుటుంబ వివరాలను నమోదు చేయాలి

-జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి



వనపర్తి నవంబర్ 9 (నీలగిరి ఎక్సప్రెస్):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం వనపర్తి మున్సిపాలిటీ లోని ఇందిరా కాలనీ, రామ్ నగర్ కాలనీలలో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్లు వివరాలు సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపాలిటీ లోని మొత్తం 170 ఈబీలలో సర్వే మొదలు పెట్టాలని సూచించారు. 14 మంది సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్లకు పర్యవేక్షణ చేయాలన్నారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు. మునిసిపల్ కమిషనర్ పూర్ణ చంద్ర, ఆర్డివో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇంత అందానికి అవకాశాలు రావడంలేదే..

## -ఫ్యాన్స్ తెగ ఫీలవుతున్నారు




చాలా మంది హీరోయిన్స్ అందం, అభినయం ఉన్నా కూడా అవకాశాలు మాత్రం అందుకోలేకపోతున్నారు. అలాంటి వారిలో ఈషా రెబ్బ ఒకరు. పలు సినిమాల్లో చిన్న చిన్న రోల్స్ చేసుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ భామ. అంతకు ముందు.. ఆ తరువాత.. సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ అమ్మడు. లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సినిమాలో చిన్న పాత్రలో కనిపించింది ఈ అమ్మడు. తొలి సినిమాతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ అమ్మడు. ఇక ఈ చిన్నది వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. హీరోయిన్ గా బ్యాక్ టు బ్యాక్ అవకాశాలు అందుకున్న ఈ అమ్మడు అనుకున్నంత స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఇక ఈ చిన్నది హీరోయిన్ గానే కాదు సెకండ్ హీరోయిన్ గాను సినిమాలు చేసింది. అరవింద సమేత వీర రాఘవ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ బ్యూటీ. కానీ ఈ భామకు అవకాశాలు మాత్రం రాలేదు చివరిగా ఈ చిన్నది మామా మశ్చీంద్ర సినిమాలో నటించింది. కానీ ఆ సినిమా కూడా నిరాశపరిచింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.




# రేసు నుంచి తప్పుకున్న 'దేవకీ నందన వాసుదేవ

తెలుగు అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు మేనల్లుడు.. ప్రముఖ పారిశ్రామికవేత్త జయదేవ్ గల్లా తనయుడు అశోక్ గల్లా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవకీ నందన వాసుదేవ జాంబిరెడ్డి, హనుమాన్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథనందిస్తుండగా.. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం విడుదలకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను నవంబర్ 14న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇదే రోజున టాలీవుడ్ నుంచి వరుణ్ తేజ్ మట్కాతో పాటు కోలీవుడ్ నుంచి సూర్య కంగువ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. దీంతో రెండు పెద్ద సినిమాల మధ్య ఈ సినిమా విడుదల కానుడటంతో మూవీపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని భావించిన మేకర్స్ తాజాగా మూవీ వారం రోజులకు వాయిదా వేశారు. ఈ సందర్భంగా కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను నవంబర్ 22న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ సినిమాలో అశోక్ గల్లా సరసన హీరోయిన్‌గా మాజీ మిస్ ఇండియా (2020) మానస వారణాసి నటిస్తుంది. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ (ఎన్ఆర్ఐ) ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తుండగా.. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రానికి ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రాఫర్ కాగా తమ్మిరాజు ఎడిటర్. ఇక కార్తికేయ హీరోగా అర్జున్ జంధ్యాల చివరగా డైరెక్ట్ చేసిన గుణ 369 బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సారి ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలని చూస్తున్నాడు అర్జున్ జంధ్యాల.

# ప్రభాస్‌కు మాత్రమే ఇది సాధ్యం



దేశంలోనే అత్యంత డిమాండ్ ఉన్న సూపర్‌స్టార్లలో ఒకరిగా అవతరించారు ప్రభాస్. 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి నిన్నమొన్నటి 'కల్కి 2898ఏడీ' వరకూ ఆయన నటించిన ప్రతి సినిమా, వందలకోట్ల వసూళ్లను రాబడుతూ ప్రభాస్ స్టామినాను తెలియజేస్తూనే ఉంది. దేశవ్యాప్తంగా విమర్శలను ఎదుర్కొన్న 'ఆదిపురుష్' సైతం దాదాపు 450కోట్ల వసూళ్లను రాబట్టిందంటే ప్రభాస్ స్టామినా ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఆయన 'బాహుబలి 2' 1800కోట్ల వసూళ్లతో దేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పటికీ ఆ రికార్డును అందుకునే సినిమా రాలేదు. ప్రస్తుతం ఆయన జెట్ వేగంతో సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్', హను రాఘపూడి దర్శకత్వంలో 'ఫౌజీ', మరోవైపు సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్', ఇంకోవైపు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2'. ఇక నాగ్ అశ్విన్ 'కల్కి 2' ఇలాగూ ఉంది. వీటిలో కొన్ని షూటింగ్ దశలో ఉంటే.. కొన్ని ప్రీప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఈ వేగాన్ని మరింత ఉధృతం చేసే దిశగా ప్రభాస్ అడుగులేస్తున్నారు.




# రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' టీజర్ రిలీజ్

జర్ టీజర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు తీపికబురునందిస్తూ.. టీజర్‌ను విడుదల చేశారు.గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. రామ్ చరణ్ – శంకర్ – దిల్ రాజు ట్రయోలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రమోషన్స్ స్టార్ చేసిన టీం తాజాగా టీజర్ కోసం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో భారీ ఈవెంట్‌ను ప్లాన్ చేసింది. ఇక ఈ వేడుకలో రామ్ చరణ్‌తో పాటు కియారా అద్వానీ, దిల్ రాజు ఫ్యామిలీ, తదితరులు హాజరై సందడి చేశారు.బేసిక్‌గా రామ్ అంతా మంచోడు లేడు. కానీ వాడికి కోపం వస్తే.. వాడి అంతా చెడ్డోడు ఇంకొకడు ఉండడు అంటూ మాస్ డైలాగ్‌తో టీజర్ స్టార్ట్ అవుతుంది. ఇక గేమ్ ఛేంజర్ టీజర్ చూస్తుంటే.. రామ్ చరణ్ ఇందులో స్టూడెంట్‌గా, ప్రజల నేతగా, ఆఫీసర్‌గా రాజకీయ నాయకుడిగా నాలుగు పాత్రల్లలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా.. ఫస్ట్ టైం రామ్ చరణ్ పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా చేస్తున్నాడు. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి.

# అందుకే అలాంటి సినిమాలకు దూరంగా ఉంటా

టాలీవుడ్ స్టార్ నటి సమంత తాజాగా హిందీ వెబ్‌సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ ఈ నెల 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం సామ్.. ఈ సిరీస్ ప్రొమోషన్స్‌లో పాల్గొంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. సినిమాల్లో మహిళల పాత్ర గురించి మాట్లాడారు. మహిళా పాత్రలకు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని, మహిళలకు గుర్తింపు వచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు. ఆడియన్స్‌ను తక్కువ అంచనా వేయకూడదని.. వారు అన్ని విషయాలను గమనిస్తుంటారని సమంత అన్నారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుందన్నారు. తాను ఓ విషయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు.. దానికి సంబంధించి పూర్తి బాధ్యత తనపై ఉంటుందన్నారు. అందుకే సినిమాల్లో పాత్రను ఎంచుకునే సమయంలో ఆచితూచి అడుగు వేస్తానని తెలిపారు. ఎన్నో విషయాలు గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే సినిమాల్లో రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు తాను దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. యాడ్స్ విషయంలోనూ ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని సామ్ చెప్పుకొచ్చారు. ఇక ఇదే కార్యక్రమంలో 'సిటాడెల్: హనీ బన్నీ'లో తన పాత్ర గురించి కూడా సామ్ మాట్లాడారు. ఈ సిరీస్‌లో నటించడం తనకు సవాల్‌గా అనిపించిందన్నారు. ఇందులో తన పాత్ర హీరోకు సమానమైనదని.. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తుంటాయన్నారు. అందుకోసం నటీనటులు చాలా మంది ఎదురుచూస్తుంటారని చెప్పారు. కానీ తనకు ఇలాంటి అవకాశాలు ఎన్నో వచ్చినప్పటికీ అందులో సెలక్టివ్‌గానే వెళున్నట్లు సామ్ తెలిపారు. సమంత ప్రధాన పాత్రలో నటించిన స్పై యాక్షన్ సిరీస్ ' 'సిటాడెల్: హనీ బన్నీ'. ఇందులో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించారు. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' లాంటి విజయవంతమైన సిరీస్‌లను అందించిన రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ 'సిటాడెల్'కు రీమేక్‌గా ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. ఈ సిరీస్‌లో కే కే మీనన్, సిమ్రాన్, సాకిబ్ సలీమ్, సికందర్ ఖేర్, సోహమ్ మజుందార్, శివన్‌కిత్ పరిహార్ మరియు కష్వీ మజ్ముందర్ తదితరులు ఇందులో కీలక పాత్రల్లో నటించారు.

